## అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ వెంటనే ఏర్పరచాలి

# న్యాయవాదులకు వెంటనే రక్షణ కల్పించాలి

ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్

తెలంగాణ రాష్ట్ర గౌరవ న్యాయవాద మిత్రులార అమృత రావు కవిత న్యాయవాద దంపతులకు పైన జనగామ పోలీసుల దాడిని నేను తీవ్రంగా ఖండిస్తూ కోర్టు బైక్ కార్ట్ అనగానే చాలామంది న్యాయ వాదులు కోర్టుకు హాజరు కాకుండా సొంత పనులు చేసుకుంటున్నారు తద్వారా న్యాయవాదుల్లో ఐక్యత కొరవడి కోర్టు బై కార్డు ఉద్దేశం నెరవేరక పోగా ఉద్దేశం సన్నగిల్లుతుంది కావున తెలంగాణ రాష్ట్ర న్యాయవాదులు అందరూ వారి వారి జిల్లా కోర్టులో ధర్నా నిరసన కార్యక్రమాలు చేపట్టి ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ పిలుపు మేరకు రెండు రోజు ల ధర్నా తేదీ.8, 9 ఆగస్ట్ 2024 చేపట్టి %ం% డిమాండ్స్: 1.బాధ్యులైన సి ఐ మరియు ఎస్సై ల పైన తగిన చర్య తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలి మరియు 2.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ( బిల్లు) సాధనకు డిమాండ్. ఇట్టి విషయం పై గౌరవ తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, ముఖ్యమంత్రికి, హోంమంత్రికి/లా మినిస్టర్ కి మరియు గవర్నర్‌కు వినతి పత్రాలు ఇచ్చి సరియైన మార్గాల ద్వారా మనకు జరుగుతున్న అవమానాల గురించి వివరణ ఇస్తూ తక్షణమే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలని మన వాయిస్ వినిపించేలా మన ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కార్యక్రమాలు వుండాలి, న్యాయవాదులు పోరాడితే తెలంగాణ వచ్చింది,తెలంగాణ తెచ్చుకున్న న్యాయవాదులు ప్రొటెక్షన్ ఆక్ట్ తెచ్చుకోలేమ కావున జనగామ సంఘటనే న్యాయవాదుల అవమానాల విషయములో చివరి అంకంలో వుండాలి న్యాయం జరిగే వరకూ పోరాడుదాం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్/ (బిల్) ను సాధిద్దాం. తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జ్ తెలియజేయునది ఏమనగా. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అడ్వకేట్



ప్రొటెక్షన్ యాక్ట్ ను వెంటనే ఏర్పాటు చేయాలి. న్యాయవాదుల హక్కులను కాపాడాలి. వారి కుటుంబాలను కాపాడాలి. వీలైతే ప్రతి న్యాయవాదికి గన్ లైసెన్స్ పర్మిషన్ ఇవ్వాలి. ఈ రోజుల్లో న్యాయం చేసే న్యాయం కొరకు పోరాడే న్యాయవాదులకు రక్షణ లేనప్పుడు ఇక సమాజంలో సామాన్య పౌరుడి పరిస్థితి ఏమిటి కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను ఏర్పాటు చేయాలి రాజస్థాన్ లాగా కూడా తెలంగాణలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను వెంటనే ఏర్పాటు చేయాలి రాష్ట్ర ప్రభుత్వానికి మేము తెలియజేస్తున్నాము. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కూడా వెంటనే చర్య తీసుకొని న్యాయవాదులకు రక్షణ కవచంగా నిలబడి వారికి వెంటనే అడ్వకేట్ యాక్ట్ ప్రొటెక్షన్ ఏర్పాటు చేసి వారికి పర్మిషన్ ప్రకారంగా వారికి గన్ లైసెన్స్ ఇవ్వాలి. పార్ట్ వన్ బి ఆర్ సి ని వెంటనే రద్దు చేయాలి. న్యాయవాదులకు రక్షణ కల్పించాలని ఒక ప్రకటనలో తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి ఒక ప్రకటనలో ప్రభుత్వాలను రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాలను కోరుతున్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి.

## న్యాయవాదులపై దాడికి నిరసనగా దీక్ష




ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్

జనగామ జిల్లాలో న్యాయవాద దంపతులపై పోలీసులు చేసిన దాడికి నిరసనగా శుక్రవారం వికారాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు వికారాబాద్ కోర్టు నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి మూడవరోజు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ం

## బీజేపి జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన అయితరాజు సిద్దు

నల్లగొండ ఆగస్టు 9:ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్



శుక్రవారం బీజేపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి బీజేపి జిల్లా అధికార ప్రతినిధిగా అయితరాజు సిద్దును నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుల వారికి, నా నియామకానికి సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తు, బీజేపీ పార్టీ అభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తానని ఐతరాజు సిద్దు తెలిపారు.

## నూతన రాష్ట్ర సెట్విన్ చైర్మన్ కు ఘన సన్మానం



జహీరాబాద్ ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్ ఆగస్టు 09

జహీరాబాద్: శుక్రవారం నాడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పురాని హవేలి సెట్విన్ కార్యాలయంలో జహీరాబాద్ నియోజకవర్గంలోని చిరాగ్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ యన్.గిరిధర్ రెడ్డి సెట్విన్ రాష్ట్ర చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికీ జహీరాబాద్ అసెంబ్లీ సోషల్ మీడియా ఇంచార్జి మాజీ వైస్ ఎంపీపీ ఎండి.షాకీర్ అలీ, ఝరాసంగం మండల మాజీ జడ్పీటీసీ వనిల నరేష్,కాంగ్రెస్ నాయకులు అనంత్ నవీన్ కుమార్,నాగిరెడ్డి,లు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.జహీరాబాద్ వాసికి రాష్ట్ర చైర్మన్ పదవి రావడం సంతోషకరమైన విషయం అని నాయకులు అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంకు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా,మంత్రిలు కోమిటి రెడ్డి వెంకట్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి,అదేవిదంగా మంత్రి వర్గంకు,వారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ 64వ ఆవిర్భా దినోత్సవం సందర్భంగా పండ్లు పంపిణీ చేసిన

### -పూసుకూరి లింగస్వామి

వలిగొండ ఆగస్టు 9 ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్, యాదాద్రి





యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా యూత్ కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు అలాగే మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పూసుకూరి లింగస్వామి అధ్యక్షుడు బత్తిని నగేష్ బత్తిని వరుణ్ బత్తిని అరుణ్ చిన్నపాక నరేందర్ మైసోల వినోద్ మైసోల ప్రవీణ్ బుగ్గ ఉదయ్ రేవెల్లి వినేష్ ఓర్సు మనోజ్ పబ్బు శివ చిప్పలపల్లి విన్ను తదితరులు పాల్గొన్నారు

# సుప్రీం కోర్టు లో ఎస్సి, ఎస్టీ వర్గీకరణ

## సంచలన తీర్పును స్వాగతిస్తున్నాం

-తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసి ప్రపంచ దినోత్సవ వేడుకలు
-ఎన్నడూ లేని విధంగా గిరిజన హక్కులపై దాడి
-తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాదనపురం రఘు
-జై మూలవాసి జై ఆదివాసి జై ఏకలవ్య





ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్ ఆగస్టు 09:

సుప్రీం కోర్టులో ఎస్టీ, ఎస్ సి సంచలన వర్గీకరణ తీర్పును స్వాగతిస్తున్నామని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి బదనాపురం రఘు తెలిపారు. ఆదివాసి ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లెల్ కూడా చెరువు కట్ట వద్ద తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ దినోత్సవ వేడుకలను ఏర్పాటు చేశారు తెలంగాణ తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి బదనాపురం రఘు హాజరై స్థానిక నాయకులతో కలిసి ఆదివాసి ప్రపంచ దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన విలేకరులతో మాట్లాడుతూ గిరిజన తెగలు ఆగస్టు 9న ప్రపంచ గిరిజన హక్కుల దినంగా జరుపుకోవాలని 1994లో ఐక్యరాజ్యసమితి తీర్మానం చేసింది. ఆదివాసి గిరిజన తెగల హక్కులను రక్షించడం, సమాజ పరిణామ క్రమంలో తెగలు నిర్వహించిన పాత్రను గుర్తించడం, పర్యావరణ పరిరక్షణకు వారి మద్దతును కోరడం, స్వయం పాలనాధికారంలో భాగస్వాములుగా చేయడం, ఉమ్మడి సంస్కృతి, జీవన విధానం, భాష ఆచార వ్యవహారాలను గౌరవించడం విద్యా, ఆరోగ్యంతో పాటు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని చెపుతూ గిరిజన తెగలు తమ హక్కులను సాధించుకునేందుకు ఆగస్టు 9న గళమెత్తాలని ఐక్యరాజ్యసమితి తీర్మానంలో పేర్కొన్నది. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 50కోట్ల మంది ఆదివాసీ గిరిజన తెగల జనాభా ఉన్నది. మనదేశంలో 720 తెగలు 8.6 శాతంతో 10 కోట్ల 43 లక్షల మంది ఉన్నారు. 2021 జనాభా లెక్కలు తీస్తే 15 కోట్లకు చేరే అవకాశం ఉంది. వివిధ దేశాల్లో వివిధ రకాల పేర్లతో గిరిజన తెగలను పిలుస్తున్నారు. వివిధ తెగల సమూహాలన్నిటినీ ఇండిజినెస్ పీపుల్,స్థానిక తెగలుగా ఐక్యరాజ్యసమితి నిర్వచనం ఇచ్చింది. భారత రాజ్యాంగంలో షెడ్యూల్ ట్రైబ్ గా గుర్తించారు.

**-ఎన్నడూ లేని విధంగా గిరిజన హక్కుల పై దాడి.**

గిరిజన తెగలకు అడవులకు అవినాభావ బంధం శతాబ్దాలుగా కొనసాగుతున్నది. అడువులపై అన్ని హక్కులు మాకే సొంతమని భావిస్తూ స్వేచ్ఛగా జీవనం సాగిస్తూ వస్తున్నారు. బ్రిటిష్ వారి రాకతో గిరిజన తెగల స్వేచ్ఛపై మొదటిసారిగా సంకెళ్లు పడ్డాయి. అటవీ సంపదను దోపిడీ చేయడం కొరకు అడవుల్లో గిరిజన తెగలను నియంత్రించారు. కఠినమైన నల్ల చట్టాలను అమలు చేశారు. బ్రిటిష్ నిర్బంధకాండకు వ్యతిరేకంగా దేశంలో మొట్టమొదటిసారిగా గిరిజన తిరుగుబాట్లు ప్రారంభమయ్యాయి. ఈ తిరుగుబాట్లు బ్రిటిష్ వారికి ముచ్చమటలు పట్టించాయి. తిరుగుబాట్లను చల్లార్చడానికి తప్పని పరిస్థితుల్లో గిరిజన తెగలకు హక్కులు కల్పించాల్సి వచ్చింది. స్వాతంత్ర్యానంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్మన్ గా ఏర్పడిన రాజ్యాంగ కమిటీ గిరిజన తిరుగుబాట్ల స్ఫూర్తితో హక్కులను గుర్తించింది. 950 జనవరి 26 న అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగంలో షెడ్యూల్ ప్రాంతాలు, గిరిజన తెగలకు ప్రత్యేక హక్కులు, చట్టాలు,వెసులుబాట్లను కల్పించింది. గిరిజన తెగలు అధిక సాంద్రత కలిగిన రాష్ట్రాలలో ఆరవ షెడ్యూల్ ప్రాంతాలుగా, దిగువసాంద్రత కలిగిన రాష్ట్రాలలో ఐదవ షెడ్యూల్ ప్రాంతాలుగా గుర్తించింది. ఇక్కడ భూములపై గిరిజన తెగలకు మాత్రమే హక్కులుంటాయి. గిరిజనేతర ప్రజలకు హక్కులను నిషేధించింది. భూ బదలాయింపు నిషేధ చట్టం 1/70 ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల షెడ్యూల్ ప్రాంతాల్లో సైతం అమల్లో ఉన్నది. ఈశాన్య రాష్ట్రాల్లో ఆర్టికల్ 371 ఎ,బి,సి, ఈ,హెచ్ వరకు ఉన్న అధికరణల్లో గిరిజనులకే భూమిపై హక్కులతో పాటు పరిపాలనలో గిరిజన తెగలకు స్వయం నిర్ణయాధికారం ఉండాలన్నది. స్వయంపాలిత మండళ్లు,కౌన్సిల్స్, ప్రత్యేక శాసనసభలను ఏర్పాటు చేయాలన్నది. షెడ్యూల్ ప్రాంతాలపై సర్వాధికారం భారత రాష్ట్రపతికి ఇచ్చింది. రాష్ట్రాల్లో గవర్నర్ల సహకారంతో నిర్ణయాలు ఉండాలని పేర్కొన్నది. ఆయా రాష్ట్ర అసెంబ్లీలో చేసే తీర్మానాలు చట్టాలు యధావిధిగా షెడ్యూల్ ప్రాంతాల్లో అమలు చేయడానికి వీలు లేదని స్పష్టం చేసింది. ఆర్టికల్ 243 అనుసరించి 1996లో పంచాయతీరాజ్ షెడ్యూల్ ఏరియా విస్తరణ చట్టం (పెసా) ను తీసుకొచ్చారు. షెడ్యూల్ ప్రాంతంలో ఏదైనా అభివృద్ధి పేరుతో జరిగే ప్రాజెక్టులు, కాలువలు, పరిశ్రమలు, మైనింగ్ కార్యకలాపాలన్నీ స్థానిక గిరిజన పంచాయితీల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టులో ఎస్సీ ఎస్టీ సంచలన వర్గీకరణకు తీర్పుని సాగశిస్తున్నాం ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై కమిషన్ ని ఏర్పాటు చేస్తూ ఉపతెగలు లో ఆర్థిక అసమానతలు వారి సంక్షేమం, ఉపాధి రాజకీయంగా చట్టసభల్లో అవకాశమిచ్చినప్పుడు ఉప తెగలు ఆత్మగౌరవంతో జీవిస్తారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఏకలవ్య ఎరుకల సంఘం పెద్దలు కుతాడి శంకర్, బాలాపూర్ మండల అధ్యక్షుడు కూతాడి రామకృష్ణ సీనియర్ నాయకులు ఎరుకల గాలేటి కార్తీక్, హనుమంతు సురేష్, దేవసరి పాండు, ఎరుకల మహిళ సోదరి, తదితరులు హాజరై ఘనంగా నిర్వహించడం జరిగింది.

# ఉత్తమ జర్నలిస్ట్ గా సేవారత్న అవార్డు అందుకున్న గుర్రాల నాగరాజు

**-అవార్డు అందజేసిన బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న - హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్**
**-చిక్కడపల్లిలోని త్యాగరాయ కళాభవనంలో ఎస్ ఎల్ పి,ఎస్ జే అర్ సంస్థల ఆధ్వర్యంలో పురస్కారాలు**
**-పాల్గొన్న పలువురు సినీ ప్రముఖులు,గాయకులు, ఆధ్యాత్మిక వేత్తలు,కవులు, కళాకారులు,సినీ నిర్మాతలు**



**ప్రజా స్వేచ్ఛ ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా మీడియా వృత్తిలో జర్నలిస్ట్ గా కొనసాగుతూ పలు ప్రింట్,అండ్ ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సంస్థల్లో పని చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలపై పలు ప్రత్యేక కథనాలు రాస్తూ , సామాజికంగా, రాజకీయంగా ప్రజలను, యువతని చైతన్య పరుస్తు సేవలు అందిస్తున్నందుకు గాను యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రాల నాగరాజుకి ఉత్తమ జర్నలిస్ట్ గా సేవారత్న అవార్డు (పురస్కారం) లభించింది. ఈ అవార్డు ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్, ఎస్ జే అర్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో హైదారాబాద్ లోని చిక్కడపల్లిలో త్యాగరాయ కళాభవనంలో బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న, హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందనీ , నిజానికి జర్నలిజం వృత్తి అంటేనే కత్తిమీద సాములాంటిదని ఎన్నో ఒడిదోడుకులను నిత్యం ఎదుర్కొంటూ వార్తలు రాయాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు. జర్నలిస్ట్ అంటేనే వేతనం లేని కలం కార్మికులు వారికి ఇలాంటి అవార్డులతో అయిన గుర్తింపు ఇవ్వడం మా లాంటి ఎందరో జర్నలిస్టుల పనికి దక్కిన గౌరవంగా భావిస్తున్నాను అని అన్నారు. మీడియా రంగ ప్రయాణంలో గతంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలైన న్యూస్ టివి 99, ఎస్ ఎస్ సి న్యూస్ ఛానెల్ , ఎస్ 10, ఇండియన్ హెరాల్డ్,కానుక దినపత్రిక, సామాజిక తెలంగాణ పత్రికలలో ప్రజా సమస్యలపై నిరంతర వార్త రచన ,పలు ప్రత్యేక కథనాలు రాశానని ప్రస్తుతం క్యూ న్యూస్ , శనార్తి తెలంగాణ పత్రికలో కూడా పని చేస్తూ ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్థానని అన్నారు. ఈ అవార్డులు అందించిన ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ గాయకురాలు లక్ష్మి ప్రసన్న,ఎస్ జే అర్ ఫౌండేషన్ చైర్మన్ లు సినీ నిర్మాతలు సామ శ్రీధర్ గుప్తా, సర్ధార్ పంజాల వెంకటేశ్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగాపురం పద్మ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి,ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ శానూర్ బాబా,తదితరులు పాల్గొన్నారు.

## బ్యూటీ పార్లర్ ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ



**ప్రజా స్వేచ్ఛ ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో రోజా బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిన రుస్తాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్ . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలు ఇలా అన్ని రంగాలలో ముందుండాలని, స్వయం ఉపాధి తో ఆర్థికంగ ముందుకేలని వారు అన్నారు. మహిళా చైతన్యవంతులు అయితే ఆ కుటుంబం ఆర్థికంగ సమాజంలో మంచి స్థాయిలో ఉంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చేర్మెన్ ధనావత్ రాంజీ నాయక్, మోతిలాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గజ్జి వెంకటేష్ యాదవ్,మడోత్ రాములు, బాలోజి నాయక్, కాపురా నాయక్,బింగి అశోక్ గౌడ్,యాదగిరి, పంచాయతీ కార్యదర్శి గణేష్, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టపరమైనదని సుప్రీంకోర్టు తీర్పు

**-మరింత వెనుకబడిన వారికి ప్రత్యేక కోటాలు ఇవ్వడానికి షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ అనుమతించబడుతుంది: సుప్రీంకోర్టు**

**ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్ ఆగస్టు 09:**
సామాజిక సమానత్వం వైపు గణనీయమైన పురోగతిలో, 7 మంది న్యాయమూర్తుల బెంచ్ (6-1 నాటికి) షెడ్యూల్డ్ కులాల ఉప-వర్గీకరణ SC వర్గాల్లోని మరింత వెనుకబడిన వారికి ప్రత్యేక కోటాలను మంజూరు చేయడానికి అనుమతించబడుతుందని పేర్కొంది. ఉప-వర్గీకరణను అనుమతించేటప్పుడు, రాష్ట్రం సబ్-క్లాస్‌కు 100% రిజర్వేషన్‌ను కేటాయించలేమని కోర్టు స్పష్టం చేసింది. అలాగే, ఉప-తరగతి ప్రాతినిధ్యం యొక్క అసమర్థతకు సంబంధించిన అనుభావిక డేటా ఆధారంగా రాష్ట్రం ఉప-వర్గీకరణను సమర్థించవలసి ఉంటుంది. 6 తీర్పులు ఉన్నాయని, అన్నీ ఏకీభవిస్తున్నాయని భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఉప వర్గీకరణ అనుమతించబడదని 2004 నాటి EV చిన్నయ్య తీర్పును మెజారిటీ తోసిపుచ్చింది. జస్టిస్ బేలా త్రివేది విభేదించారు. 7 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తప్పనిసరిగా రెండు అంశాలను పరిగణనలోకి తీసుకుంది: (1) రిజర్వ్‌డ్ కులాలతో ఉప-వర్గీకరణ అనుమతించబడుతుందా, మరియు (2) .చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, (2005) 1 SCC నిర్ణయం యొక్క సరైనది 394, ఆర్టికల్ 341 కింద నోటిఫై చేయబడిన 'షెడ్యూల్డ్ కులాలు' ఒక సజాతీయ సమూహాన్ని ఏర్పరుచుకున్నాయి మరియు తదుపరి ఉప-వర్గీకరణ చేయలేమని పేర్కొంది. భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, జస్టిస్ బిఆర్ గవాయ్, విక్రమ్ నాథ్, బేల ఎం త్రివేది, పంకజ్ మిథాల్, మనోజ్ మిశ్రా, సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం మూడు రోజుల పాటు విచారణ జరిపిన అనంతరం తీర్పును ఈ ఏడాది ఫిబ్రవరి 8న రిజర్వ్‌లో ఉంచింది. ఉప వర్గీకరణ ఆర్టికల్ 14, 341ని ఉల్లంఘించదు : అభిప్రాయం చంద్రచూడ్, తనకు మరియు జస్టిస్ మిశ్రా కోసం వ్రాసిన తీర్పులో, షెడ్యూల్డ్ కులాలు సజాతీయ తరగతి కాదని సూచించే చారిత్రక ఆధారాలను ప్రస్తావించారు. ఉప వర్గీకరణ రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 కింద పొందుపరచబడిన సమానత్వ సూత్రాన్ని ఉల్లంఘించదు. అలాగే, ఉప వర్గీకరణ రాజ్యాంగంలోని ఆర్టికల్ 341(2)ని ఉల్లంఘించదు. ఆర్టికల్ 15 మరియు 16లో రాష్ట్రాన్ని కులాన్ని ఉపవర్గీకరణ చేయకుండా నిరోధించే ఏదీ లేదు. సబ్‌క్లాసిఫికేషన్ యొక్క ప్రాతిపదికను వారు తగినంతగా ప్రాతినిధ్యం వహించని రాష్ట్రాలచే లెక్కించదగిన మరియు ప్రదర్శించదగిన డేటా ద్వారా సమర్థించబడాలి. రాష్ట్రం తన ఇష్టానుసారం లేదా రాజకీయ ప్రయోజనాలపై చర్య తీసుకోదు మరియు దాని నిర్ణయం న్యాయ సమీక్షకు అనుకూలంగా ఉంటుంది. రాష్ట్రం మరింత వెనుకబడిన తరగతులకు మరింత ప్రాధాన్యతనిస్తుం జస్టిస్ బిఆర్ గవాయ్ తన సమ్మతమైన తీర్పులో, వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం రాష్ట్ర విధి అని పేర్కొన్నారు. %ాజ/ూ% కేటగిరీలో ఉన్న కొద్దిమంది మాత్రమే రిజర్వేషన్లను అనుభవిస్తున్నారు. గ్రౌండ్ రియాలిటీని తిరస్కరించలేము మరియు శతాబ్దాలుగా మరింత అణచివేతను ఎదుర్కొన్న %ాజ/ూ% లలో వర్గాలు ఉన్నాయి ఇ.వి.చిన్నయ్య తీర్పులోని ప్రాథమిక లోపం ఏమిటంటే, ఆర్టికల్ 341 రిజర్వేషన్‌కు ప్రాతిపదిక అని అర్థం చేసుకుని ముందుకు సాగడం. ఆర్టికల్ 341 రిజర్వేషన్ ప్రయోజనం కోసం కులాల గుర్తింపు గురించి మాత్రమే వ్యవహరిస్తుంది. ఉప-వర్గీకరణకు కారణం ఏమిటంటే, పెద్ద సమూహం నుండి ఒక సమూహం మరింత వివక్షను ఎదుర్కొంటుంది.

**-ఎస్సీ/ఎస్టీలకు క్రీమీ లేయర్ తప్పనిసరిగా వర్తింపజేయాలి: జస్టిస్ గవాయి**
ఎస్సీ/ఎస్టీ వర్గాల్లో క్రీమీ లేయర్‌లను గుర్తించి, వారిని నిశ్చయాత్మక చర్యల నుంచి తప్పించేందుకు రాష్ట్రం తప్పనిసరిగా ఒక విధానాన్ని రూపొందించాలని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. నిజమైన సమానత్వం సాధించాలంటే ఇదొక్కటే మార్గమని అన్నారు. OBC లకు వర్తించే క్రీమీలేయర్ సూత్రం ఎస్సీలకు కూడా వర్తిస్తుందని జస్టిస్ విక్రమ్ నాథ్ కూడా ఈ అభిప్రాయంతో ఏకీభవించారు. రిజర్వేషన్లను ఒక తరానికి పరిమితం చేయాలని జస్టిస్ పంకజ్ మిథాల్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల ద్వారా 1వ తరం ఉన్నత స్థితికి చేరుకుంటే.. 2వ తరం వారికి అర్హత ఉండదని జస్టిస్ మిథాల్ అన్నారు. జస్టిస్ సతీష్ చంద్ర శర్మ కూడా ఈ అభిప్రాయాన్ని సమర్థించారు.




**-జస్టిస్ త్రివేది అసమ్మతి**
ఆర్టికల్ 341 కింద నోటిఫై చేయబడిన షెడ్యూల్డ్ కులాల రాష్ట్రపతి జాబితాను రాష్ట్రాలు మార్చలేవని జస్టిస్ త్రివేది తన అసమ్మతిలో పేర్కొన్నారు. పార్లమెంటు రూపొందించిన చట్టం ద్వారా మాత్రమే కులాలను రాష్ట్రపతి జాబితా నుండి చేర్చవచ్చు లేదా మినహాయించవచ్చు. ఉప-వర్గీకరణ అనేది అధ్యక్ష జాబితా యొక్క టింకరింగ్ అవుతుంది. ఆర్టికల్ 341 యొక్క లక్ష్యం జాబితాలో పాత్ర పోషిస్తున్న రాజకీయ కారకాలను తొలగించడం సాదాసీదా మరియు అక్షరార్థ వివరణ నియమాన్ని గుర్తుంచుకోవాలని జస్టిస్ త్రివేది పేర్కొన్నారు. ప్రెసిడెన్షియల్ లిస్ట్‌లోని సబ్-క్లాస్‌కు ఏదైనా ప్రాధాన్య చికిత్స అదే వర్గంలోని ఇతర తరగతుల ప్రయోజనాలను కోల్పోయేలా చేస్తుంది. కార్యనిర్వాహక లేదా శాసన అధికారాలు లేనప్పుడు, కులాలను ఉప-వర్గీకరించడానికి మరియు ఎస్సీలందరికీ రిజర్వ్ చేయబడిన ప్రయోజనాలను ఉప-వర్గీకరించడానికి రాష్ట్రాలకు ఎటువంటి అర్హత లేదు. అలా చేయడానికి రాష్ట్రాలను అనుమతించడం అనేది రంగురంగుల అధికారాన్ని అనుమతించినట్లే అవుతుంది. సమస్య యొక్క సూచనకు దారితీసింది ఏమిటి? స్టేట్ ఆఫ్ పంజాబ్ వర్సెస్ దేవిందర్ సింగ్ కేసులో 2020లో 5 మంది న్యాయమూర్తుల బెంచ్ ఈ విషయాన్ని 7 మంది న్యాయమూర్తుల బెంచ్‌కు రిఫర్ చేసింది. చిన్నయ్య వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, (2005) 1 SCC 394లో ఉప వర్గీకరణ అనుమతించబడదని పేర్కొన్న కోఆర్డినేట్ బెంచ్ తీర్పును పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని 5 మంది న్యాయమూర్తుల బెంచ్ గమనించింది. ఇందిరా సాహ్నీ వర్సెస్ నిర్ణయాన్ని EV చిన్నయ్య' సరిగ్గా వర్తింపజేయకపోవడానికి బెంచ్ రిఫరింగ్ కారణం పంజాబ్ షెడ్యూల్డ్ కులాలు మరియు వెనుకబడిన తరగతుల (సేవలలో రిజర్వేషన్) చట్టం, 2006లోని సెక్షన్ 4(5) యొక్క చెల్లుబాటుకు సంబంధించిన కేసులో ఈ సూచన జరిగింది. షెడ్యూల్డ్ కులాల కోసం రిజర్వ్ చేయబడిన కోటాలో యాభై శాతం ఖాళీలు ఉండాలని నిబంధన నిర్దేశించింది. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో షెడ్యూల్డ్ కులాల అభ్యర్థుల నుండి మొదటి ప్రాధాన్యతను అందించడం ద్వారా వారి లభ్యతకు లోబడి బాల్మీకులు మరియు మజాబీ సిక్కులకు అందించబడుతుంది. 2010లో, ఈవీ చిన్నయ్య తీర్పుపై ఆధారపడి పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు డివిజన్ బెంచ్ ఈ నిబంధనను కొట్టివేసింది. చిన్నయ్యలో, న్యాయమూర్తులు . సంతోష్ హెగ్డే, S.N .వారివా .సింగ్, .సిన్హాలతో కూడిన ధర్మాసనం రాజ్యాంగంలోని ఆర్టికల్ 341(1) ప్రకారం ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లోని అన్ని కులాలు సజాతీయ సమూహం మరియు ది. అదే మరింత ఉపవిభజన సాధ్యం కాదు. ఆర్టికల్ 341(1), భారత రాష్ట్రపతి అధికారికంగా ఏదైనా రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలో షెడ్యూల్డ్ కులాలుగా నిర్దిష్ట సమూహాలను నియమించవచ్చు. రాష్ట్రాలకు ఎస్సీల హోదాను గవర్నర్‌తో సంప్రదించి, ఆపై బహిరంగంగా తెలియజేయాలి. హోదా కులాలు, జాతులు, తెగలు లేదా వారి ఉప సమూహాల మధ్య చేయవచ్చు. రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌లోని జాబితా (స్టేట్ పబ్లిక్ సర్వీసెస్‌బీ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్) లేదా లిస్ట్ (విద్య)లోని ఎంట్రీ 25లోని ఎంట్రీ 41కి సంబంధించిన ఏదైనా చట్టం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ను ఉల్లంఘించడమేనని అందులో పేర్కొన్నది. . పిటిషనర్లు చేసిన వాదనలు

**-పిటిషనర్ల ప్రధాన వాదనలను ఈ క్రింది విధంగా సంగ్రహించవచ్చు:**
-(1) ఇంద్ర సాహ్నిలోని పరిశీలనలను EV చిన్నయ్య తప్పుగా అర్థం చేసుకున్నారు - పిటిషనర్లు చిన్నయ్యలో, ఇందిరా సాహ్నిపై ఆధారపడిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వైఖరిని తిరస్కరించారు, ఎందుకంటే ఇంద్ర సాహ్నీ కేవలం ఉపవర్గీకరణను అనుమతించారని చిన్నయ్యలోని ధర్మాసనం గమనించింది. ఇతర వెనుకబడిన తరగతుల పరిధి మరియు SC/ST లకు కాదు. ఉప వర్గీకరణ అంశాన్ని చర్చిస్తున్నప్పుడు ఇంద్ర సాహ్నీ ఎస్సీలను స్పష్టంగా మినహాయించనందున ఈవీ చిన్నయ్యలోని ఈ వాదన లోపభూయిష్టంగా ఉందని పిటిషనర్లు వాదించారు. ఇంద్ర సాహ్నీలోని కోర్టు OBC లలోని 'క్రీమీ లేయర్' యొక్క విశ్లేషణను పరిమితం చేసినప్పుడు మాత్రమే SC లను మినహాయించింది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి,

(2) సబ్‌క్లాసిఫికేషన్ వైవిధ్యమైన మరియు సమర్ధవంతమైన పాలనను నిర్ధారిస్తుంది - పిటిషనర్లు సమర్థవంతమైన పాలనను కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు సమర్థవంతమైన పాలనను పొందడానికి, ప్రభుత్వం తగిన ప్రాతినిధ్యాన్ని పొందుపరచడం చాలా ముఖ్యమైనది. మరోవైపు ప్రతివాదులు ఆర్టికల్ 341 యొక్క ఉద్దేశ్యం ఎస్సీలలోని విభిన్న సమూహాలు/ 'విజాతీయత' అంతటా ఉమ్మడి థ్రెడ్‌ను గుర్తించడం అని వాదించారు- ఇది వివక్ష మరియు వెనుకబాటుతనం యొక్క సాధారణత, ఇది సామాజికంగా, విద్యాపరంగా ఏ రూపంలోనైనా ఉండవచ్చు. . ఉపవర్గీకరణ అనేది పార్లమెంటు పరిధిలో మాత్రమే ఉంటుందని, ఆర్టికల్ 341(2) కింద అందించిన రాష్ట్రాలకు కాదని మరింత నొక్కి చెప్పబడింది. నిర్దిష్ట వెనుకబడిన వర్గాన్ని ఎస్సీల జాబితాలో చేర్చే లేదా మినహాయించే విచక్షణ రాజ్యాంగపరంగా రాష్ట్రపతికి ఉంటుంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వాలు జాబితాకు కొత్త గుర్తింపులపై ఆందోళనలు చేయడాన్ని ఇది నిరోధించలేదు, కానీ వేరే మార్గం ద్వారా. ఆర్టికల్ 341 (2) అందిస్తుంది - పార్లమెంట్ చట్టం ప్రకారం ఏదైనా కులం, జాతి లేదా తెగ లేదా ఏదైనా కులం, జాతి లేదా తెగలోని వర్గం లేదా సమూహంలోని క్లాజ్ (1) కింద జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్న షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చవచ్చు లేదా మినహాయించవచ్చు, కానీ పైన పేర్కొన్న విధంగా తప్ప, పేర్కొన్న నిబంధన కింద జారీ చేయబడిన నోటిఫికేషన్ తదుపరి నోటిఫికేషన్ ద్వారా మారదు. ఎస్సీ కేటగిరీలోని ఇతర సబ్‌క్లాస్‌లకు ప్రయోజనాలను ఏకీకృతంగా అమలు చేయనందున, ఉపవర్గీకరణ వల్ల రిజర్వేషన్లు ఫలించని ప్రక్రియగా ఎలా ముగుస్తుందనేది అదనపు వాదన. దీని అర్థం 'రివర్స్ ప్రాణ్-ప్రతిష్ఠ'. ప్రతివాదుల పక్షం నుండి, సీనియర్ న్యాయవాది మనోజ్ స్వరూప్ గణనీయమైన సమర్పణలు చేశారు, వీటిని సీనియర్ న్యాయవాది శ్రీ సంజయ్ హెగ్డేతో సహా మరికొంత మంది ఇతర మధ్యవర్తులు అనుసరించారు.

**కేసు వివరాలు:** పంజాబ్ రాష్ట్రం మరియు ఆరెస్సెస్. V దేవిందర్ సింగ్ అండ్ ఓర్స్. సి.ఎ. నం. 2317/2011

